కర్నూలు । నంద్యాల
వార్త
27 మే, 2024 సోమవారం పేజీలు 4

## ఈసీ నిబంధనల మేరకు కౌంటింగ్ ఏర్పాట్లు

**పాణ్యం నియోజకవర్గం ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య.**



**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :** పాణ్యం నియోజకవర్గం లో సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పకడ్బ ందీగా చేస్తున్నామని పాణ్యం నియోజకవర్గం ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 138 పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ కోసం రాయలసీమ యూనివర్సిటీ ఇంజనీరింగ్ బ్లాక్ మొదటి అంతస్తు లోని 112 నెంబర్ కౌంటింగ్ హాలులో పోస్టల్ బ్యాలెట్స్ ను 108 మరియు 109 నెంబర్ కౌంటింగ్ హాలులలో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్, 103 మరియు104 నెంబర్ కౌంటింగ్ హాలులలో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ లను సిసి కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. కౌంటింగ్ హాల్ లో కౌంటింగ్ నిర్వహణకు 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గా ఓట్ల లెక్కింపు 26 రౌండ్లతో పూర్తి అవుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్స్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ బడవని సెల్ ఫోన్స్ ను ఏర్పాటు చేసిన కౌంటర్లలోని భద్రపరచుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.

## బారీగా పోస్టల్ బ్యాలెట్ నమోదు..
# కౌంటింగు ఆలశ్యమే..!


(ఫైలు)

**నంద్యాల, మే 26,ప్రభాతవార్త ప్రతినిధి**
సార్వత్రిక ఎన్నికల్లో ఈదఫా పోస్టల్ బ్యాలెట్ బారీగా నమోదు కావడముతో కౌంటింగు చాలా అలశ్యము అవుతుందని పోలింగు అదికారులు అంటున్నారు. సహజముగా పోస్టల్ బ్యాలెట్ అంటే కేవలము అరగంటలో పూర్తి చేయాలని ఎన్నికల కమీషన్ అదేశాలు అయితే ఈ ఎన్నికల్లో దాదాపు 4.97వ లే మంది పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు.గతంలో అంటే 2019లో కేవలము 2.62వేల మంది మాత్రమే ఈ బ్యాలెట్ ఓటును వేవారు అయితే ఈసారి సంఖ్య రెండు అంతలు పెరగడముతో కౌంటింగు ప్రక్రియ బాగా అలశ్యము కానుంది.దీనితో వాటిన లెక్కింపు సుదీర్గ టైం పడుతుంది. జూన్ 4న ఉదయం 8గంటలకు కౌంటింగు ప్రారంభము కానుండగా 10గంటల తర్వాతే ట్రెండ్ తెలిపే పరిస్థితులు ఉన్నట్లు అదికారులు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ బారీ సంఖ్యలో నమోదు అయింది.అందులో బాగంగా నంద్యాల జిల్లాఓ 25283 ఓట్లు నమోదు కాగా వీటిని లెక్కించడగానిక 17 టేబుల్స్ ను అదికారులు ఏర్పాటు చేశారు అలాగే కర్నూలు జిల్లాలో 17200నమోదు కాగటా వీటి కోసం 14టెబుల్స్ ను ఏర్పాటు చేశారు అలాగే అనంతపురముజిల్లాఓ 22546 ఓట్లు నమోదు కాగా 20టేబుల్స్ ను, కడప జిల్లాలో 24918 ఓట్లు నమోదు కాగా 14టేబుల్స్, నెల్లూఓ 24809 కాగటా 18టేబుల్స్, తిరుపతిలో 19503 కాగా 15 టేబుల్స్, రాజంపేటలో 21557 కాగా 20టేబుల్స్, చిత్తూరులో 22957కాగా 18టేబుల్స్, హిందుపూర్ 16187కాగా 18టేబుల్స్, ఒంగోలు 23442 కాగా 41టేబుల్స్, బాపట్లలో 23847కాగా 16టేబుల్స్, నసరావుపేటలో 19027కాగా 18టేబుల స్చ గుంటూరులో 240363కాగా 14టేబుల్స్, విజయవాడలో 17713కాగా 14టేబుల్స్, మచిలీపట్నములో 21579కాగటా 14టేబుల్స్, ఏలూరులో 17519కాగా 14టేబుల్స్, రాజమండ్రిలో 15684కాగా 18టేబుల్స్, అమలాపురములో 17350కాగా 15టేబుల్స్, కాకినాడలో 18470కాగా 14టేబుల్స్, అనకాపల్లి22772కాగా 14టేబుల్స్, విశాఖపట్నములో 25681కాగా 18టేబుల్స్, విజనగరములో 21462కాగా 30టేబుల్స్, శ్రీకాకుళంలో 38865కాగా 50టేబుల్స్, అరకులో 21462కాగా 20టేబుల్స్ ను అదికారుల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు ఇలా పోస్టల్ బ్యాలెట్లు బారీగా నమోదు కావడము 8గంటల నుంఇ 10గంటలకు పైగా సమయంల పట్ట వచ్చుని అదికారులు అంటున్నారు.

# యధేచ్ఛగా నకిలీ.. కర్ణాటక విత్తనాలు..!

- కర్ణాటక టు ఎమ్మిగనూరు వయా మాధవరం చెక్‌పోస్ట్
- రైతులను నిలువునా ముంచుతున్న అక్రమార్కులు
- పట్టించుకోని చెక్‌పోస్ట్ అధికారులు
- తనిఖీలు మానేసిన వ్యవసాయశాఖ అధికారులు
- మామూళ్ళకు అలవాటుపడి తనిఖీలు మానేశారా
- తీవ్రంగా మోసపోతున్న రైతులు..





అమాయక రైతులను ప్రతి ఒక్కరూ మోసం చేసేవారే.విత్తనాలు మొదలుకొని ఎరువులు, క్రిమి సంహారక మందులు,పంటల విక్రయ సమయంలో సైతం మధ్య దళారులు రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారు. అక్రమ వ్యాపారాలు చేసే మధ్యదళారులు మాత్రం రూ.కోట్లు సంపాదిస్తుంటే న్యాయంగా పంట పండిస్తున్న రైతుమాత్రం అప్పుల పాలవుతున్నాడు.అందులో భాగంగానే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అక్రమార్కులు యధేచ్ఛగా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు.కర్ణాటక నుండి మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ మీదుగా ఎమ్మిగనూరు పట్టణానికి ప్రతిరోజు సుమారు కోట్లు విలువచేసే పత్తి విత్తనాలు తీసుకెళుతున్నారు.చెక్‌పోస్ట్ అధికారులకు నకిలీ బిల్లులు చూపిస్తూ అధికారులను బురిడీ కొడుతున్నారు.అదేవిధంగా మాధవరం,మాలపల్లి మీదుగా కూడా ఎమ్మిగనూరుకు విత్తనాలను తరలిస్తున్నారు.ప్రతిరోజు లారీలు,టెంపోలు,ఆటోల్లో విత్తనాలను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

**మంత్రాలయం,మే 26, ప్రభాతవార్త:**
మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద సెబ్ అధికారులు,మార్కెటింగ్‌శాఖ అధికారులు,సేల్స్ టాక్స్,మాధవరం పోలీస్ అధికారులు నాలుగు డిపార్ట్‌మెంట్ అధికారులు విధులు నిర్వహిస్తున్నా అక్రమార్కులు మాత్రం కనీస భయం లేకుంగా కర్ణాటక నకిలీ విత్తనాలను యధేచ్ఛగా తరలిస్తున్నారు.గత వారంరోజుల క్రితం ఓఆటోలో సుమారు రూ.10 లక్షలు విలువగల కర్ణాటక విత్తనాలను చెక్‌పోస్ట్, మాధవరం పోలీస్ స్టేషన్ మీదుగా సూగూరు,కల్లుదేవకుంట గ్రామాల గుండా తరలించినా అడిగేవారు కరువయ్యారు. అదేవిధంగా శనివారం ఓఆటోలో సుమారు రూ.3 లక్షలు విలువగల కర్ణాటక విత్తనాలను మంత్రాలయం మీదుగా పత్తికొండకు తరలించారు.ఈ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ మీదుగా ఆదోని, ఆలూరు, పత్తికొండ, గుంతకల్ తదితర పట్టణాలకు యధేచ్ఛగా తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటు న్నారు. ఈ విత్తనాలను బహిరంగంగా తీసుకెళుతున్నా అడిగే నాధుడు లేడంటూ ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాల వ్యాపారం ఇంత పెద్దఎత్తున జరుగుతున్నా..

• వివరాలు 2లో

# తూకం తప్పుతోంది..!

- విచ్చలవిడిగా తూనికలు.. కొలతల్లో మోసాలు..
- ప్రమాణాలు పాటించని వ్యాపారులు..
- వస్తువుల క్రయ, విక్రయాల్లో దోపిడి..
- వినియోగదారుల జేబులకు చిల్లులు..
- తూకం వేసే యంత్రాల్లో(మిషన్లు) సర్దుబాట్లు(సెట్టింగులు)..
- నిద్రావస్థలో తూనికలు కొలతల శాఖాధికారులు..


2లో

ప్రజలు నేడు నిత్యం వస్తు సేవలపై ఆధారపడుతున్నారు.. నిత్యవసర వస్తువులు ఉప్పు మొదలుకుని ప్రతి వస్తువుకొనుగోలు చేస్తుంటారు..కొనుగోలు చేసే వస్తువు నాణ్యత ఉందా.. కొలతలు సక్రమంగా ఉన్నాయా అంటే అనుమానమేనాణ్యత ప్రమాణాలకు లోబడిన వస్తువులు వినియోగదారుడికి అందడం లేదంటే అతిశయోక్తి కాదు.. నేడు మార్కెట్‌లోకొనుగోలు చేసిన వస్తువుల తూకాల్లో కొలతల్లో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయి..ప్రతి వ్యాపారుల మోసాలతో తూకం వేసే మిషన్‌లలో సెట్టింగ్‌లో కిలో సరుకులు తీసుకుంటే ముప్పావు కిలో సరుకులే తూగడంతో కొనుగోలుదారులు పావు కిలో సరుకులను కోల్పోవలసి వస్తుంది.. అలాగే లీటర్లు అయితే లీటర్‌కు వంద నుండి వందయాబై ఎంఎల్ వరకు గండి కొట్టి ప్రజల జేబులకు చిల్లులు వేస్తున్నారు.. అయితే ఈ మోసాలను పర్యవేక్షించేందుకు ఉన్న తూనికలు, కొలతల శాఖాధికారులు ఎక్కడ నిద్రపోతున్నారో, ఎలాంటి మత్తులో జోగుతున్నారో అంతుచిక్కని ప్రశ్నగా ఉందని వినియోగదారులుఆందోళన వ్యక్తం చేస్తున్నానరు..

**కోసిగి, మే 26, ప్రభాతవార్త**
గతంలో ఈ శాఖకు చెందిన అధికారులంటే వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి.. వారి రాకతో దుకాణాలు మూసేసే వారు.. కానీ ప్రస్తుతం కథ అడ్డం తిరుగుతోంది.. మార్కెట్లో జరిగే మోసాలపై సంబందిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడడం మూలంగా వ్యాపారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.. నిత్యవసరాలధరలు చుక్కలనంటు తున్న ఈ రోజుల్లో వ్యాపారుల మోసాలకు బలై ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.. కోసిగి పట్టణంలో వ్యాపారులు కొలతలు తూకాల్లో వినియోగదారులను మోసాలతో బురిడీ కొట్టిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి..మోసాల విషయం లో సంబందిత అధికారులకు తెలిసినా పట్టించుకునే పరిస్థితుల్లో లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఈ శాఖకుచెందిన అధికారులు వ్యాపార సంస్థలపై మెరుపు దాడులు చేస్తు అక్కడ వాడే కొలత, తూనికల పరికరాలను పరిశీలించి ఏదైన వ్యత్యాసం ఉన్నట్లు నిర్ధారణ జరిగితే ఆ సంస్థకు భారీ మొత్తంలో జరిమానా లేదా అవసరమైతే సీజ్ చేసే అధికారులు ఉంటాయి..కానీ మామూళ్లకు అలవాటు పడిన అధికారులు తమ విధులను, బాధ్యతలను విస్మరించి వ్యాపారుల కనుసన్నల్లో పనిచేస్తూ వారికి సహకరిస్తుండడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని పలువురు విమర్శిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నారు.. ఇక నేడు కిరాణం దుకాణాలు, కూరగాయాల మార్కెట్లుల్లో వ్యాపారుల ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోయిందని వ్యాపారులు తూకం వేసే మిషన్‌లకుసెట్టింగ్‌లు చేసి తీవ్రమైన మోసాలకు పాల్పడి ప్రజలని తీవ్ర నష్టం కల్పిస్తున్నా పట్టించుకునే నాధుడే లేరని వాపోతునా న్నరు.. .

# కౌంటింగ్‌కు మొబైల్ ఫోన్లు తీసుకొని రావద్దు

**: ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పరిశీలన**



**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :**
కౌంటింగ్ రోజున రాయలసీమ యూనివర్సిటీ లోకి సాధ్యమైనంత వరకు కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది మొబైల్ ఫోన్లు తీసుకొని రావద్దని, ఒకవేళ తీసుకొని వస్తే మొబైల్ డిపాజిట్ సెంటర్ లలో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని కౌంటింగ్ రోజున చేయాల్సిన పార్కింగ్, మొబైల్ డిపాజిట్ సెంటర్, ఫుడ్ కౌంటర్ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఈవిఎమ్ యంత్రాలను భద్రపరచిన లైఫ్ సైన్స్ బ్లాక్ ను, కౌంటింగ్ హాల్ ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజున రాయలసీమ యూనివర్సిటీ మెయిన్ ఎంట్రెన్స్ గేట్ నుండి వెళ్ళే వాహనాల వివరాలను మెయిన్ ఎంట్రెన్స్ గేట్ వద్ద ఉండే సెక్యూరిటీ సిబ్బందికి అందచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మెయిన్ ఎంట్రెన్స్ గేట్ నుండి ఎంట్రీ అయ్యే అధికారిక వాహనాల పార్కింగ్ కి, బాయ్స్ హాస్టల్ ఎంట్రెన్స్ గేట్ నుండి ఎంట్రీ అయ్యే వాహనాల పార్కింగ్ కి వేరువేరుగా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. రిసెప్షన్ కౌంటర్ లో ఏ విధంగా అయితే టేబుల్స్ ఏర్పాటు చేశారో అదే విధంగా ప్రతి నియోజకవర్గానికి 1000 స్క్వేర్ ఫీట్ తగ్గకుండా 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు 8 మొబైల్ డిపాజిట్ సెంటర్‌లను కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్‌లకు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. ఇంజనీరింగ్, లైఫ్ సైన్స్, లైబ్రరీ బ్లాక్ ల పక్కన మొబైల్ టాయ్లెట్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టిడ్కో ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.. డేటా సెంటర్ వెనుక ఫుడ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, ఏజెంట్ లకు వేరువేరుగా కంపార్ట్మెంట్ లు ఏర్పాటు చేయాలని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది కంపార్ట్మెంట్ లో 10 కౌంటర్ లు, ఏజెంట్ కంపార్ట్మెంట్ లో 6 కౌంటర్ లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ని కలెక్టర్ ఆదేశించారు.. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగబాబు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, టీడ్కో ఎస్ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశైలం వసతి విభాగం ఉద్యోగి విధులు.. తాత్కలిక నిలుపుదల..!

**: కంచే చేను మేస్తున్న వైనమా స్వామి...? : టికేట్లు లేకుండా దందా గుట్టు రట్టు...?**




**శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త**
శివ...శివా శ్రీశైలం మల్లయ్య ఇదేమి చోద్యం స్వామి...? నీ చెంత విధులు నిర్వర్తించే ఉద్యోగే కంచే చేను మేస్తున్న వైనమా స్వామి...? ఆదివారంనాడు ఉదయం సాక్ష్యత్తు ఆలయ ఉన్నాతాధికారి ఆకస్మిక పరిశీలనలోనే టికేట్లు లేకుండా దర్శనాల గుట్టు రట్టయినట్లు ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఉద్యోగినన్న సంగతి మారిచాడా స్వామి...? ఈ ఉద్యోగి ప్రోటోకాల్ పేరుతో భక్తులను టికేట్లు లేకుండా ఆలయం ప్రదాన ద్వారం గుండా తోడ్కొని పోయినట్లు విశ్వసనీయ సమాచారం.వివరాల్లోకి వెళితే ఈ ఉద్యోగి శ్రీశైలదేవస్థానంలో వసతి విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విదులను నిర్వర్తిస్తున్న సదాశివరావు.టికేట్లు లేకుండా భక్తులను దర్శనంనకు తీసుకుపోవడంలో అంతర్యం ఏమిటి...?దిని వెనుక ఎవరి ప్రమేయమేమైన ఉందా...?వసతి విభాగంకు ఏమైన ప్రోటోకాల్ ఉంటే సంబందింత అధికారుల వాటిని పర్యవేక్షిస్తారు.ఈ ఉద్యోగి టికేట్లు లేని ఆలయ ప్రవేశంకు వెళ్లటం మతలాబు ఏమైన ఉందా...?ఏది ఏమైనప్పటికి గుట్టు రట్టు అయ్యేసరికి ఉద్యోగిలో గుబులు మొదలైంది.వసతి విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న సదాశివరావుకు ఏమైన ప్రోటోకాల్ విధులు సంబందింత అధికారులు ఏమైన అప్పగించారా...? అన్న సంగతి నిగ్గు తెల్చాల్సి ఉంది.సరే ఈ సంగతి నీవే చూడు స్వామి.ఈ ఉద్యోగి తీరును పసిగట్టిన ఆలయ ఈఓ డి.పెద్దిరాజు వివరాలు తెలుసుకున్న తక్షణమే తాత్కలికంగా విధులను నిలుపుదల చేయాలని ఆదేశించారు.ఈ విషయంపై ఉద్యోగికి మెమో జారి చేయాలని కూడా అదేశించారు.ఈ విషయం ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈఓ ఇచ్చిన ఆదేశాలతో ఉలిక్కిపడ్డ ఉద్యోగి శాఖ పరమైన కఠినమైన చర్యలకు ఉన్నాతాదికారి ఉపక్రమిసా _డో...? ఎమోనన్న అనుమానంతో పరపతిని ఉపయేగించిందని క్షేత్ర ఉద్యోగుల్లో పుకార్లు శికార్లు చేస్తున్నాయి.ఈ పై మాటతో ఉన్నతాధికారి ఎటువంటి చర్యలు గై కోంటారో వెచి చూడాల్సి ఉంది.

**శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజు వివరణ:**
వసతి విభాగంలో పనిచేస్తున్న సదాశివరావు భక్తులను టికేట్లు లేకుండా ఆలయం ప్రదాన ద్వారం గుండా ప్రవేశించేందుకు ప్రయత్నం చేసిన విషయంపై ప్రభాతవార్త ఆలయ ఈఓ పెద్దిరాజును చరవాణి ద్వారా వివరణ కోరగా సదాశివరావు సీనియర్ అసిస్టేంటును విధుల నుండి తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు.తదుపరి విచారణను కొనసాగించమని తెలిపినట్లు వివరించారు.విచారణ అనంతరం తదుపరి చర్యలు గై కోనడం జరుగుతుందని అన్నారు.

## దేశ సైనికుల కాపలాతోనే మనం క్షేమంగా నిద్రిస్తున్నాం..!

**- శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు**





**మంత్రాలయం, మే 26, ప్రభాతవార్త:**
మనదేశ సైనికులు తమ ప్రాణాలకు తెగించి నిద్రాహారాలు మాని బార్డర్‌లో మనదేశాన్ని కాపాడుతుండడంతోనే మనఇక్కడ మన ఇళ్ళలో క్షేమంగా నిద్రిస్తున్నామని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు అన్నారు. ఆదివారం శ్రీమఠంలో కార్గిల్ యుద్ధం జరిగి 25 సం.లు పూర్తయిన సందర్భంగా మంత్రాలయంలో కార్గిల్ విజయ్ దివస్‌లో భాగంగా శ్రద్ధాసుమన్ కార్గిల్ కలాష్ యాత్ర నిర్వహించారు.కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్‌లకు ప్రత్యేక నివాళులర్పించారు.కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్న మాజీ సైనికులతో మాట్లాడారు.వారి అనుభవాలు తెలుసుకున్నారు.మాజీ సైనికులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రధానమంత్రి,రక్షణమంత్రిని శ్రీమఠం తరుపున కోరతామన్నారు.అనంతరం వారికి అనుగ్రహ సందేశం ఇచ్చారు.కార్గిల్ యుద్ధంలో సైనికులు చూపిన తెగువను మెచ్చుకున్నారు.అనంతరం మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ ఎస్‌కె శ్రీనివాస్‌రావు, వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాండురంగస్వామి మైల రథోత్సవం వేడుకలు

**కోవెలకుంట్ల, మే 26,ప్రభాతవార్త**
పట్టణంలో వెలసిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా అదివారం మైల రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవము స్థానిక గాందీ సెంటరు నుండి పాండురంగ స్వామి అలయం వరకు చేరుకుంది.అయితే మైల రథోత్సవము సందర్బంగా గాందీ సెంటరు లో ఉదయం నుండి భక్తులు స్వామి దర్శనమును పోటేత్తారుసాయంత్రము రథమును అలయానిక తీసుకెళ్లె వరకు భక్తుల రద్ద తగ్గలేదు.అనంతరమయు సాయంత్రమ ఉ 5గంటలకు మైల రథోత్సవ కార్యర్కమము నిర్వహించారు. భక్తులు వేడుకలకు వివిద గ్రామాలనుండి బారీగా జనం తరలి వచ్చారు. ఏడాది వరకు స్వామి రథోత్సవ దర్శనము కలుగదని మైల రథోత్పవము చూడటానికి జనము తండోప తండాలుగా తరలి రావడం ఈరథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిఐ జయచంద్రి నేతృత్వంలో సర్కిల్ పరిదిలోని యస్ఐలు బందోబస్తు నిర్వహించారు.



# తూకం తప్పుతోంది..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

చివరకు రైతులు పండించే పంటను తూకం వేయడంలోనూ జరుగుతున్న మోసాలను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు.. చిన్న కిరాణి దుకాణం మొదలుకుని ఐరన్ షాపుల వరకు తూకాల్లో మోసాలు జరుగుతున్నప్పటకీ మోసాలను అరికట్టి వినియోగదారులకుఅండగా నిలవాల్సిన సంబందిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది..తూకాలు కొలతల్లో జరిగే మోసాలపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదని మోసాలపై వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు అటువైపు దృష్టి సారించక పోవడంపై కూడా విచారం వ్యక్తం అవుతోంది.. ప్రజలకు రక్షణగా ఉండి సంఘంలో దళారుల వల్ల జరుగుతున్న మోసాలను అరికట్టి ప్రజలకు అండగా ఉండాల్సిన అధికా యంత్రాంగం పట్టించుకోక పోవడం విచారం..

**తూకం రాళ్లలోనూ మోసాలు:**

తూనికలు, కొలతల యంత్రాలతో వ్యాపారాలు చేసుకునే వారు కచ్చితంగా ప్రతి ఏటా ఆ శాఖ నుంచి ఆయా పరికరాలు సక్రమంగా ఉన్నట్లుస్టాంపింగ్ వేయించుకోవాలి.. ఒకవేళ ఆ యంత్రాల్లో లోపాలు ఉంటే సరి చేయించుకోవాలి.. తూకానికి పాత కేజీ రాళ్ళ వినియోగించడంతో పాటు తూకంలోని పళ్లెం కింద లోహపు వస్తువులు ఉంచి మోసాలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా ప్రజలకు విక్రయించే ప్యాకెట్లపై బ్యాచ్ నంబరు,గడువు, తయారు చేసే సంస్థ, అడ్రసు, ఎంఆర్‌పిలు కూడా ఉండటం లేదనే విమర్శలు వస్తున్నాయి.. ఇలాంటి మోసాలపై అధికారులు దృష్టి పెట్టాలి..

**ప్రామాణిక ముద్ర ఏదీ:**

నిత్యావసరాలు, ఇతర ఆహార పదార్థాలు, పండ్ల తూకాలల్లో మోసాల సంగతి చెప్పనక్కర్లేదు.. కిలో దగ్గర 200 గ్రాముల వరకు తగ్గించిఅమ్ముతునా న్నరు. కొన్ని వస్తువులను ప్రామాణిక ముద్రతో విక్రయించాల్సి ఉన్నప్పటికీ ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు.. రోడ్లపై తోపుడు బండ్ల వద్ద మార్కెట్ల సైతం రాళ్లనే తూనికలకు వినియోగిస్తున్నారు..వీటిపై కన్ను పెట్టాల్సిన నియంత్రణ అధికారుల జాడే లేకుండా పోతోంది.

# ప్రభుత్వ మద్యం దుఖాణాల దగ్గర నో క్యాష్..!

- : ఫోన్ పేల ద్వారా విక్రయాలు ఇంకెనాళ్లు
- : ప్రభుత్వ మద్యం దుఖాణాలకు తగ్గుతున్న ఆదాయం
- : మద్యం బాబులకు ఫోన్‌పేలు లేక వెనుతిరిపోతున్న వైనం
- : ఎన్నికల ఓటింగ్ ముగిసిన పోన్‌పేల ద్వారా కొనసాగుతున్న విక్రయాలు




**ఆత్మకూరు మే26,ప్రభాతవార్త:** ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మద్యం విక్రయాలను ఎక్ష్చేంజ్, ఎస్ఈబి శాఖ ఆధ్వర్యంలో ఈ అమ్మకాలను కొనసాగిస్తుంది. ఈనెల 13వతేదిన రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ దుఖాణాల ద్వారా వివిద పార్టీల నాయకులు అక్రమ మద్యంను ఓటర్లకు పంపిణి చేసేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో మద్యం బాబులకు సెల్‌ఫోన్‌లో పోన్‌పేల ద్వారా విక్రయాలు జరపాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఎన్నికలు ఓటింగ్ ముగిసిన ఇంకా ప్రభుత్వ మద్యం దుఖాణాలలో ఇదే తంతు కొనసాగుతుంది. కొందరు మద్యం బాబులు నగదు క్యాష్ తీసుకోని దుఖాణాల దగ్గరకు వెళ్లితే పోన్ పే ఉంటనే విక్రయాలు జరుపుతామని చెప్పడంతో ఎంతో మంది మద్యం బాబులు నిరాశతో వెను తిరిగి పోతున్నారు. ఇంక ఎన్నాళ్లు ఈ నిబందనలు వర్తిస్తాయంటూ మద్యం బాబులు వేచి చూస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నప్పటికి మద్యం బాబులకు కాస్తా క్యాష్ ద్వారా విక్రయాలు జరుపుతే ప్రభుత్వానికి మరింత ఆదాయ వనరులు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నప్పటికి కొందరి దగ్గర పోన్‌పేలు సెల్‌పోన్‌లు లేకపోవడంతో దుఖాణాల వద్ద ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి కొందరికి చుక్క దిగకపోతే కాలు చేతులు ఆడని విదంగా ప్రవర్తిస్తున్న తీరుపై మద్యం బాబులు కొందరు ఆవేదనకు గురవుతున్నారు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ మద్యం దుఖాణాల దగ్గర క్యాష్, పోన్‌ఫేల ద్వారా విక్రయాలు జరపాలని ఉన్నతాధికారులకు మద్యం బాబులు కోరారు.

# యధేచ్ఛగా నకిలీ.. కర్ణాటక విత్తనాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు మాత్రం తనిఖీలు చేయడం మానేశారు.ఇప్పటివరకు చెక్‌పోస్ట్‌లో ఒక్కసారి కూడా తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.అక్రమార్కులు,విత్తనాల డీలర్లు ఇచ్చే మామూళ్ళకుఅలవాటుపడి అధికారులు తనిఖీలు చేయడ ం మానేశారా లేక విధినిర్వహిణలో బిజీగా ఉండి తనిఖీలు చేయడం లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం పత్తివిత్తనాలు తనిఖీ చేయడం మాపని కాదంటూ చేతులు దులుపుకుంటున్నారు.ఈ కర్ణాటక నకిలీ విత్తనాలతో రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు.రూ.వేలు ఖర్చుచేసి విత్తనాలు కొంటే చివరికి నకిలీ విత్తనాలతో పంటలు ప ండకపోవడంతో రైతులు తీవ్ర అప్పులపాలై చివరికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత జిల్లా వ్యవసాయశాఖ అధికారులు స్పందించి కర్ణాటక నుండి నకిలీ విత్తనాలు సరఫరా చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి జీరా గణేష్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా కర్ణాటక నుండి నకిలీ పత్తివిత్తనాలు అక్రమంగా సరఫరాచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.మా వ్యవసాయశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి తప్పకుండా అక్రమార్కులపై కేసులు నమోదు చేసికఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



**బనగానపల్లెరూరల్,మే26,ప్రభాతవార్త:**

ఎన్నికల ఫలితాలు సమీపిస్తున్న వేళ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని నందివర్గం ఎస్ఐ తిరుపాలు హెచ్చరించారు. ఇందులో భాగంగా మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పలు గ్రామాల్లో ఉన న్న రౌడీషీటర్లకు ఆదివారం బనగానపల్లె రూరల్ సీఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నందివర్గం ఎస్ఐ తిరుపాలు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ రోజున రౌడీషీటర్లు ఎలాంటి అల్లర్లకు పాల్పడకూడదని, ఆ రోజు 144 సెక్షన్ అమలులో ఉంటుంది కనుక వారు తమ తమ ఇళ్లల్లోనే ఉండాలని వారికి సూచించారు. రౌడీషీటర్లు పోలీసుల నిబంధనలను అతిక్రమిస్తే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కావునా రౌడీషీటర్లు ఎన్నికల ఫలితాల రోజున తమ తమ ఇళ్లల్లో ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని వారు తెలియజేశారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ సేవ



**శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోస ం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్

**ఆలూరు,మే 26,ప్రభాతవార్త**

2024-25కు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల యందు 5వ తరగతి నందు మిగిలిన సీట్లకు ఈ నెల 28న బాలురకు చిన్నటేకూరు నందు,,29న బాలికలకు దిన్నెదేవరపాడు నందు ఉదయం 10గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించబడునని కర్నూలు,నంద్యాల జిల్లాల సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయ సమన్వయ అధికారి శ్రీదేవి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగం నందు ఎస్‌సి-22,ఎస్‌టి-25,బిసి-45,ఓసి-44 మార్కులపైన ప్రవేశ పరీక్ష యందు అర్హత పొందిన వారు మాత్రమే చిన్నటేకూరు గురుకుల పాఠశాల యందు ఉదయం 10గంటలకు హాజరు కావాలని,బాలికల విభాగం నందు ఎస్‌సి-19,ఎస్‌టి-19, బిసి-41,ఓసి-40మార్కులపైన ప్రవేశ పరీక్ష యందు పొందిన వారు మాత్రమే దిన్నెదేవరపాడు గురుకుల పాఠశాల యందు ఉదయం 10గంటలకు హాజరు కావాలని ఆమె తెలిపారు.

# గ్రంథాలయాలే నవీన దేవాలయాలు

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల, మే 26, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు నవీన దేవాలయాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. ఆదివారం గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ ఆద్వర్యలో వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలే నవీన దేవాలయాలనీ , గుడికి రోజు భక్తితో పోలేమన్నారు. కావున విద్యార్థులు కూడా రోజు గ్రంథాలయానికి వచ్చిపుస్తకాలు పఠించి పఠనా శక్తిని అభివృద్ధి చేసుకోవాలనీ అనా న్నరు. "7వారాల నీతికథలలోని "పిల్లిమెడలో గంట"అనే కథను విద్యార్థుల చేత చదివించి దాని భావమును విద్యారులకువివరించారు. విద్యార్థులు క్యారమ్స్, చెస్,క్రికెట్, ఆటలు అడుకొన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ బిస్కెట్లు, అందజేశారు. ఈ కార్యక్రమంలో 18మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీశైల మల్లన్న సన్నిధికి పోటేత్తిన భక్తజనం



**శ్రీశైలంప్రాజేక్టు,మే26,ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి.భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.వేసవికాలం సెలవులు ముగింపు వస్తున్న క్రమంలో భకు ్తలు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు.అదే విధంగా భకు ్తల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

# రౌడీషిటర్లకు కౌన్సిలింగ్



**నంద్యాల క్రైం, మే 26, ప్రభాతవార్తః**

జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు జిల్లాలోని ఆవుకు, బనగానపల్లె, బేతంచెర్ల, మిడుతూరు, నంద్యాల మొదలగు స్టేషన్లల్లో రౌడీషిటర్లు, నేరచరిత్ర గల వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అయా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు మాట్లాడుతూ జూన్ 4న నందా ్యల జిల్లాలో జరుగుతున్న కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అల్లర్లు, గొడవలు చేలరేగకుండా ఉండేందుకే చర్యల్లో భాగంగా రౌడీషిటర్లకు నేరచరిత్ర గలవారికి హెచ్చరికలు జారీచేస్తున్నామని తెలిపారు. జిల్లా మొత్తం పోలీస్‌యాక్టుతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని డిఎస్పీ రవీంధ్రనాధ్‌రెడ్డి హెచ్చరించారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన



**నంద్యాల విద్య, మే 26, ప్రభాతవార్తః**

కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల అధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ లయన్స్‌క్లబ్ సంయుక్త సహకారంతో గత 22 సంవత ్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం కళాసాధన-2024 ముగింపు ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డా.మధుసూదన్‌రావు, డా.రవికృష్ణల నిర్వహణలో జరిగిన ఈ ముగింపు వేడుకల్లో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షణ పొందిన 400 మంది బాల బాలికలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో కళారంగ వైభవానికి చిన్నారుల్లో కళల పట్ల అసక్తి పెంచి ప్రొత్సహిస్తున్న కళారాధన సాంస్కృతిక సంస్థ సేవలు నంద్యాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. నెలరోజుల పాటు పిల్లలకు ఉచితంగా వివిధ కళల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు. నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చేస్తున్నామని ఇవి పూర్తి ఉచితంగా చేస్తునా న్నమని వీటికి సహకరిస్తున్న నంద్యాల వైద్యులకు పట్టణ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలకు కళల పట్ల అసక్తిని పెంచడం అవసరం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపచంలో ఒత్తిడి తట్టుకొని ప్రశాంతంగా మానసిక ధైర్యంతో విజయాలు సాధించాలంటే కళలు, క్రీడల పట్ల అసక్తికలిగి పాల్గొనడం ఎంతో ఉపకరిస్తుందన్నారు. సభానంతరం శిక్షణ పొందిన బాల బాలికలు ప్రదర్శించిన శాస్త్రీయ, అధునిక గాణాలాపన, వాద్య సంగీతం, పద్యపఠనం, సాంస్కృత శ్లోకాలు, కరాటే తైక్వాండో ప్రదర్శనలు అహుతులను విశేషంగా అలరించాయి.ఈకార్య క్రమంలో కళరాధన నిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డా.వసుధా, డా.ఫనిల్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి సోమేసుల నాగరాజు, కళారాధన సభ్యులు బాబురావు, డిసిపి శర్మ, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# గోవులపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలి:ఈఓ పెద్దిరాజు



**శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానం పర్యవేక్షణలో నడుపబడుతున న్న గోశాలలోని గోవులపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు అధికారులను ఆదేశించారు.ఆదివారంనాడు సిబ్బందితో కలసి గోశాల,మల్లమ్మ మందిరంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ గోవులకు ఎప్పటికప్పుడు తగినంత మేతతో పాటు తగినంత త్రాగునీరు కూడా అందింస్దుండలన్నారు.గోశాలలో శుచి,శు బ్రతలకు,అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.దినివలన గోశాలలోపవిత్రత వాతవరణం నెలకొంటుందన్నారు.అదే విధంగా మల్లమ్మ మందిర క్యూలైన్లలోని బండపరుపుకు తగు మరమత్తులు చేయలన్నారు.అదే విధంగా మందిరంలోని ఉధ్యానవనాన్ని మరింతగా సుందరీకరణ చేయలన్నారు.ఈ పరిశీలనలో ఈఈలు వి.రామకృష్ణ,జి.మురళీధర్‌రెడ్డి,ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు,తదితరులు పాలో ్గన్నారు.

# శ్రీశైలంలో మైనర్ బాలురు బండ్లు నడిపితే కఠిన చర్యలు: సిఐ



**శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో మైనర్ బాలుర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీశైలం ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదారావు తెలిపారు.అదే విధంగా చిన్నపిల్లలు,డ్రైవింగ్ లైసన్స్‌లు లేనివారు,అతివేగంగా బండిని నడిపేవారు,మధ్యం సేవించి బండినడిపే వారిపై,బండ్లకు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే ద్విచక్ర వాహనాలపై తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.క్షేత్రంలో ఇటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి కంట్రోల్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈక్రమంలోనే తల్లితండ్రులు చిన్నపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దు అని అన్నారు.ప్రమాదాలను కట్టడి చేసేందుకు స్థానికులు పోలిస్ వారికి సహకరించాలని కొరారు.

# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన డీఎస్పీ



**బనగానపల్లె,మే26,ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె, నందివర్గం, అవుకు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి ఆదివారం డీఎస్పీ వై.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జూన్ 4వ తేదిన నంద్యాల జిల్లాలో జరగనున్న కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వారు అల్లర్లు, గొడవలు, వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని మీ పై నిఘా ఉంచడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. జిల్లా మొత్తం 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉందని, కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని, పేకాట, మట్కా మరియు మద్యానికి దూరంగా ఉండాలని, మద్యం అమ్మే వారి సమచారం ఇవ్వాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సీఐలు గంటా సుబ్బారావు, తిమ్మారెడ్డి, ఎస్ఐ పి.రామిరెడ్డి, తిరుపాలు, కిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నియోజకవర్గంలో.. ముఖ్యమంత్రుల ప్రత్యేకతలు

: వైసిపి, టిడిపి అభ్యర్థుల గెలుపు ఓటములపైనే నియోజకవర్గ ప్రజల చూపులు
: ఇద్దరు దివంగత మహానేతల అభివృద్ధే శ్రీశైలం వైపు చూస్తుంది
: ఇదే తరహాలోనే టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి, వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిలు
: జూన్ 4వతేది కౌంటింగ్ కోసం ఉత్కంఠంగా ఎదురు చూస్తున్న ప్రజానేతలు
: మాజీ ముఖ్యమంత్రుల అభివృద్ధిల పై ప్రత్యేక కథనం









**ఆత్మకూరు మే26,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో ఎందరో మహనుబావులు, మహనేతలు సందర్శించిన ప్రాంతాలు, అభివృద్ది నేటికి ప్రజలోనే మరవలేని విదంగా కొనసాగుతున్నాయి. ఈ నేపధ్యంలోనే ఒక్కప్పుడు ఆంధ్రుల అందగాడు దివంగత మహనేత నందమూరి తారకరామారావు 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు అందించారు. నల్లమల అడవులో మెట్టభూములను తడి భూములుగా మార్చేందుకు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడులో దాదాపు 18 టిఎంసీల నీటిని నిల్వ చేసుకునేందుకు తెలుగు గంగా ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. చరిత్రలుగా చెబుకునే ఈ ప్రాజెక్టుకు నియోజకవర్గంలో వెలుగోడు, బండిఆత్మకూరు, మహనంది మండలాల రైతులకు రెండు కారులు పంటలు సాగు చేసుకుంటూ నేటికి ఆ ప్రాజెక్టు ప్రాధాన్యత ప్రజలోనే నిత్యం స్మరించుకుంటూ ఎన్‌టిఆర్‌ను గుర్తు చేసుకునేందుకు ఆయన విగ్రహంను అక్కడా ఏర్పాటు చేశారు. 2008 సంవత్సరంలో ఉమ్మడి తెలుగు రాష్ట్ర రాజధాని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హెలిక్యాప్టర్ ప్రమాదంలో శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అడవులోని పావురాల గుట్ట సమీపంలో ఈ ప్రమాదం జరగడంతో వైఎస్ రాజశేఖరరెడ్డి స్వర్గీయులు అయ్యారు. ఈ మహనేతకు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల పరిధిలోని నల్లకాల్వ సమీపంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ స్మృతి వనంను ఏర్పాటు చేశారు. 2007 సంవత్సరంలో ఆత్మకూరు మండల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు సిద్దాపురం లిప్టు ఇరిగేషన్ పనులను ప్రారంభించారు. ఆ పనులు కొనసాగుతుండగానే అనుకోని రీతిలో ప్రమాదంలో మృతి చెందడంతో మళ్లీ తిరిగి ఆ పనులను టిడిపి ప్రభుత్వం పూర్తి చేయడం జరిగింది.

**ఎన్‌టిఆర్ తరహాలోనే నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి అభివృద్ధి..**



రైతన్నలకు నిత్యం అండగా ఉంటూ నియోజకవర్గ ప్రజల శ్రేయోస్సు కోసం పాటుపడుతూ ప్రజలే దేవుళ్లుగా బావిస్తూ ఈనెల 13వతేదిన నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా బరిలో నిలిచారు. గత టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గ ప్రజల కోసం తిరుమల తిరుపతి తరహాలో శ్రీశైలం పుణ్యక్షేత్రం అభివృద్ది ఆత్మకూరు పట్టణానికి రూ.116కోట్లతో మంచినీటి సౌకర్యం, రైతుల పంట పొలాలకు నీరు చెట్టు క్రింద రహదారుల పనులు, వీటితో పాటు సిద్దాపురం లిప్టు ఇరిగేషన్ పూర్తి చేసి 2018 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఉత్కంఠగా జరిగిన ఎన్నికల్లో జూన్ 4వతేదిన అభ్యర్థుల భవిత్వం తేలనుంది. నియోజకవర్గ ప్రజలు టిడిపి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు దీమ వ్యక్తం చేస్తున్నారు.

**వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి అభివృద్ధి...**



వైసిపి ప్రభుత్వంలో గడిచిన ఐదు సంవత్సరాల పాలనలో శ్రీశైలం నియోజకవర్గంలో ప్రభుత్వం అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలు, వాలంటీరుల వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, రోడ్లు, రహదారులు, సున్ని పెంట గ్రామ పంచాయతీ నిరుపేద కుటుంబాలకు సొంతింటికళ నేరవేర్చేందుకు జగనన్నకాలనీల అభివృద్ది చేసి శ్రీశైలం నియోజకవర్గంలో ఈనెల 13వతేదిన జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. జూన్ 4న జరిగే కౌంటింగ్‌లో నియోజకవర్గంలో వైసిపి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు దీమ వ్యక్తం చేస్తున్నారు.

## 30న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ,మే 26,ప్రభాతవార్త**

ఈ నెల 30వతేదీన స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ ఎంపిడిఓ ఇద్రుష్ భాషా ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్,వ్యవసాయం,గృహ నిర్మాణం,ప్రాథమిక విద్య,ఉపాధి హామీ పథకం,పారిశుద్ధ్యం,వెలుగు,ప్రజా ఆరోగ్యం,పశుపోషణ,స్త్రీ శిశు సంక్షేమం,మార్కెట్ యార్డు,రెవెన్యూ,పౌరసరఫరాలు,పంచాయతీ రాజ్,విద్యుత్ వంటి అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావేన మండలంలోని మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## ఏకలవ్య నగర్‌లో కార్డన్ సెర్చ్



**నంద్యాల క్రైం, మే 26, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డిఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి సూచనలతో నంద్యాల మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏకలవ్యనగర్‌లో త్రీటౌన్ సిఐ నరసింహులు అధ్వర్యంలో స్థానిక పోలీసులు, సిబ్బంది కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈసర్చ్‌లో భాగంగా నేరచరిత్ర గలవారిని అనుమానితుల ఇళ్ళల్లో సోదాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సరైన ధృవపత్రాలు లేని 14 మోటార్ సైకిళ్లు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలతో రాజకీయ పార్టీ నాయకులతో జూన్ 4న జరగనున్న కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఎటువంటి అల్లర్లు చేలరేగకుండా ప్రజలతో మమేకం అయి అవగాహన సదస్సులు నిర్వహించారు. శాంతియుతంగా మెలగాలని జిల్లాలో 30 పోలీస్ యాక్టు అమలులో ఉందన్నారు. పేకాట, మట్కా, మద్యానికి దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడిషీటర్లు, నేరచరిత్ర గల వారు వివాదాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో ఎస్ఐలు, కానిస్టేబుళ్ల ఉన్నారు.

## 23,582మంది రైతులకు రూ.37.7కోట్లు పరిహారం జమ



**దేవనకొండ,మే 26,ప్రభాతవార్త :** గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు సంభవించడంతో ప్రభుత్వం కరువు పరిహారం కింద మండలంలోని 23,582మంది రైతులకు రూ.37.7కోట్లు బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమచేయడం జరిగిందని వ్యవసాయాధికారి సురేష్‌బాబు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ప్రభుత్వం అనుమతి ఉన్న పత్తి విత్తనాలు మాత్రమే అమ్మాలని ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. మండలంలో 60ఎరువుల దుకాణాలు ఉండగా ప్రతి షాపు నుండి అన్నిరకాల విత్తనాలు షాంపిల్స్ సేకరించామని పేర్కొన్నారు. ముఖ్యంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తే అటువంటి షాపులను సీజ్ చేస్తామన్నారు. పెట్టుబడుల సమయంలో కరువు పరిహారం ఎంతో ఉపయోగపడిందని రైతులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు కరువు పరిహారం అందేలా కృషి చేసిన వ్యవసాయ శాఖ అధికారి సురేష్‌బాబు,సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేలాపాల లేని విద్యుత్ కోతలు



**పత్తికొండ,మే 26,ప్రభాతవార్త**

పత్తికొండ పట్టణం,మండలంలో వేలాపాల లేని విద్యుత్ కోతలతో ప్రజలు,వ్యాపారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆకాశం మేఘావృతం అయితే గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారని ప్రజలు,వ్యాపారులు మండిపడుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వేలాపాల లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం విద్యుత్ తీస్తే రాత్రి సమయంలో ప్రజలు,వృద్దులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి పూట విషపురుగులు సంచరించి ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యుతలు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సీజన్‌లో విద్యుత్ అధికారులు ఎక్కడున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఇకనైనా విద్యుత్ అధికారులు మేల్కొని అనవసరంగా విద్యుత్ కోతలు విధించకుండ విద్యుత్ సక్రమంగా అందించాలని ప్రజలు,వ్యాపారస్తులు,కంజ్యూమర్ వినియోగదారులు కోరారు.

## మారెమ్మ అక్కవారికి ముక్కుపుడక వితరణ



**కోవెలకుంట్ల, మే 26,ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన మారెమ్మ అమ్మవారికి మెడికల్ డిపార్టుమెంటులో పని చేస్తున్న గుర్రం సంజన్న అంజనమ్మ దంపతులువారి కుమారులు ముక్కపుడకను వితరణ చేశారు.దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన గుర్రం సంజన్న వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తు ఇందిరమ్మ కాలనీలో నివాసము ముంటున్నారు. వీరికి ఇద్దరు కుమారుల ఇద్దరు కుమార్తెలు వీరందరికి వివాహాలు అన్నాయి కుమారడు అశోక్ డాక్టరుఅయన సతీమని కూడా డాక్టరుగా కొనసాగుతున్నారు. రెండవ కుమారుడు వైద్య అరోగ్యశాఖలోనే కాంట్రాక్టరు పద్దతిలో కొనసాగుతున్నారు ఇక ఇద్దరు కుమార్తెలకు కూడా వివాహహు అయింది. అయితే కోవెలకుంట్ల మారెమ్మ అలయ కమిటి కోరిక మేరకు రూ 14500విలువ చేసే ముక్కుపుడకను అమ్మవారికి వితరణ చేశారు. దీనితో సంజన్న దంపతులను అలయ కమిటి శాలువ కప్పి సన్మానించారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల సమ్మేళనం



**వెలుగోడు,మే 26, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూలు నందు పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో ...అనన సినీగేయం ఈ విద్యార్థులకు అక్షరాలా సరిపోతుంది. పూర్వపు విద్యార్థులంత ఎక్కడ ఎక్కడో ఉద్యోగ, వ్యాపార రిత్య స్థిరపడిన వారు ఆదివారం నిర్వహించిన సమ్మేళనంలో కలుసుకొని ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను పొట్టి శ్రీరాముడు విగ్రహం నుండి పాఠశాల వరకు మేళాతాళాలతో పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికి వారిని ఘనంగా సన్మానించారు. స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం పరిచయ కార్యక్రమాలు నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీ



**చాగలమర్రి,మే26,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీ సాధించబోతుందని ఆ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి, బోరువెల్ కాంట్రాక్టర్ చుండూరు వెంకటరమణ జోస్యం చెప్పారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేసి పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అందువల్లనే రాష్ట్రంలో తిరిగి ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపారని తెలిపారు. ఇప్పటికే పలు సర్వేల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 150 పైబడి గెలుస్తారని పేర్కొనడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఓట్లు వేయడం జరిగిందన్నారు. ఎన్నికల వేళ ప్రతిపక్షాలు రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు సృష్టించిన ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనడం పట్ల వైసీపీని ఆదరించారని తెలుస్తుందన్నారు. ఆళ్లగడ్డ తాలుకాలో గంగుల బిజేంద్రారెడ్డి మరొకమారు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందుతున్నారని అందుకు ఆయన తాలుకాలో చేసిన అభివృద్ధి నిదర్శనమన్నారు. నిరంతరం ప్రజల పక్షాన గంగుల కుటుంబం పోరాడుతూ ప్రజల్లో మమేకమై ఉండడం వల్ల ప్రజలు గంగుల కుటుంబం వైపు మొగ్గు చూపారన్నారు. తాలుకాలో ప్రజలు ఎవరు ఎటువంటి నాయకుడో గమనించారో వారికి ఎటువంటి నాయకుడు కావాలో వారే నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ తాలుకాలో ఆరు మండలాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిక్యం సాధించబోతుందని తెలిపారు. గంగుల బిజేంద్రారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధిచేసిన నీటిని సరఫరా చేయాలి



**ఆదోని రూరల్,మే 26,ప్రభాతవార్త :**

కుప్పగల్ ఎస్ఎస్‌ట్యాంకు పరిధిలో ఉన్న పెద్దతుంబళం, కుప్పగల్, బల్లేకల్లు, పాండవగల్లు, జాలిమంచి, గణేకల్లు,ఇస్వి గ్రామాలకు శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కె లింగన్న అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఎస్ఎస్‌ట్యాంకును,మైక్రో ఫిల్టర్ గ్యాస్‌సిలిండర్ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో ఫ్లిటర్ గదిలో రెండు సిస్టంలు ఉన్నప్పటికీ అందులో నీళ్లు ఎలాంటి ఫిల్టర్ కావడం లేదన్నారు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే మైక్రో ఫిల్టర్ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నుండి నేరుగా నీళ్లు పంపింగ్ చేస్తున్నారని దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు లేదన్నారు. ఇప్పటికైనా మైక్రో ఫిల్టర్ సిస్టంలు రిపేరు చేసి వెంటనే శుద్ది చేసిన మంచినీటిని గ్రామాలకు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామాలకు నీరు పంపింగ్ చేసే సమయంలో నీళ్లకు గ్యాస్ వదులుతున్నారని ఆ గ్యాస్ సిలిండర్ ఎప్పుడు అయిపోతుందో తెలియదని,ఈ మధ్యన ఆ సిలిండర్ అయిపోవడంతో చెర్వు నీళ్ల నేరుగా పంపింగ్ చేసి తాగునీరు వదలడం వల్ల ప్రజలు జ్వరం,వాంతులు,విరేచనాలు,వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్యాస్ వదిలిన నీళ్లను సరఫరా చేయాలన్నారు. అలాగే అదనంగా మరో గ్యాస్ సిలిండర్ స్పేర్ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రామాంజనేయులు,పాండవగల్లు శాఖ కార్యదర్శి గోవిందు,గణేకల్ శాఖ కార్యదర్శి విరుపాక్షి,సిపిఎం సభ్యులు హనుమంతురెడ్డి,తాయప్ప,స్థానిక పార్టీ కార్యకర్తలు,గోవింద్‌రెడ్డి,ఉసేని,ఆంజనేయ,అన్వర్‌భాష,రవి,కుప్పగల్ హుసేని తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం




**కర్నూలు విద్య, మే 26, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల సంక్షేమమే ఎస్టీయు యొక్క ధ్యేయమని జిల్లా అధ్యక్షుడు గోకారి అన్నారు. స్థానిక ఎస్టీయు భవన నందు ముఖ్య నాయకుల సమావేశం గోకారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో రాష్ట్ర పూర్వపు కార్యదర్శి తిమ్మన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి టికే జనార్థన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.నాగరాజు, బి వెంకటేశ్వర్లు, బి నాగరాజు, బి సుంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం పాలనకు ఎదురొడ్డి ఏర్పడినటువంటి సంఘమని నేటికి 77 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ఎన్నో ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఇందిరాగాంధీ పార్కువద్ద కత్తి నరసింహారెడ్డి చేపట్టిన ఆమరణ దీక్షతో అప్రెంటీస్ విధానం రద్దు అయిందని తెలిపారు. అలాగే 9, 10 మెరుగైన పిఆర్సీలను తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. సిపిఎస్ రద్దు కొరకు ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిందన్నారు. రాబోయేటువంటి రోజుల్లో ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన కొరకు మెరుగైన 12వ పిఆర్సీ కొరకు మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, కెజిబివి ఉపాధ్యాయుల ఎం టి ఎస్ సాధన కొరకు నిరంతర ఉద్యమాలతో ముందుకు వెళ్తు ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ఎస్టీయు పనిచేస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, వెంకోబు, వీరన్నగౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో రాణించాలంటే విద్యార్థులకు ముందుచూపు ఉండాలి

**ఆలూరు,మే 26,ప్రభాతవార్త :** విద్యార్థులు జీవితంలో రాణించాలంటే ముందుచూపు ఉండాలని తెలుగు అధ్యాపకులు ఆంజనేయులు అన్నారు. ఆదివార మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో 2000-01బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు సుధాకర్,బాలరాజు,రేఖా,పార్వతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని అలాగే మీ పిల్లల భవిష్యత్తు కోసం కొంచెం నిధిని పొదుపు చేసుకోవాలన్నారు. పిల్లలను సెల్,టివిలకు దూరంగా ఉంచాలన్నారు. చాలా మంది మేము పాఠాలు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉండి మంచి ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. కానీ కన్నతల్లి లాంటి జన్మభూమిని,పాఠశాలను మరవరాదని మీకు తోచిన సహాయం పాఠశాలకు కూడా అందించాలన్నారు. గతంలో ఫోన్‌లు ఉండేవి కాదని ఇప్పుడు ఫోన్‌లు ఉన్నాయని స్నేహితులు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఒకరినొకరు సమాచారం,సహకారం అందించుకోవాలన్నారు. పేదవారు చదవడానికి మిత్రులు సహకారం అందించాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థి కాకా రమేష్ కూతురు నవ్యశ్రీ భరతనాట్యంతో అధ్యాపకులను,విద్యార్థులను అలరించింది. తదనంతరం అధ్యాపకులను విద్యార్థులు పూలమాల వేసి బహుమతులతో సత్కరించారు. అలాగే మాజీ సర్పంచ్ రంగస్వామి,విద్యాకమిటీ చైర్మన్ రామాంజనేయులను కూడా విద్యార్థులు శాలువా,పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షఫీ,సాయి,సోముయాదవ్,రాధిక,యశోద,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# నిరంతర ప్రసారాల్లో అటంకాలు ఉండరాదు..



**నంద్యాల, మే 26,ప్రభాతవార్తప్రతినిధి**
ఎని న్నకల్లో ప్రక్రిమలో నిరంతర ప్రసారల్లో ఎలాంటి అటంకాలు ఉండరాదని జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు అయిన డాక్టరు కె.శ్రీనివాసులు అదేశించారు.అదివారయు సాయంత్రము స్ట్రాంగు రూమ్ కమాండు కంట్రోల్ రూమ్‌లను కలెక్టరు పరిశీలించారు. ఈసందర భ్రముగా ఏర్పాటు చేసిన కమాండు కంట్రోల్ రూమ్‌నుండి భద్రాతాపరమైన చర్యలును పరిశీలించారు. సిసికెమోరాల పనితీరును మానిటరింగ్ రూమ్ ద్వారా పర్యవేక్షణ గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసిన జనరేటర్లు యుపియస్‌లను వినియోగిస్తూ కమాండు కంట్రోల్ రూమ్‌కు కనెక్ట్ చేయబడిన సిసిపులేస్‌లను నిరంతము నిఘాతో పర్యవేక్షిస్తు ఉండాలని భద్రాతా సిబ్బందిని సంబందిత టెక్నిషన్‌లను అదేశించారు. నిరంతర ప్రసదారల్లో ఎలాంటి లోపాలు తలెత్తిన వెంటనే తమదృష్టికి తీసుకురావడముతో పాటు తక్షణమే రెక్టిపై చేసుకోవాలని కలెక్టరు సిబ్బందిని అదేశించారు. తనికీ అనంతరము సందర్శకుల రిజిష్టరులో సంతకాలు చేస్తు అనదికార వ్యక్తులును స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవవేశించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని భద్రాతా సిబ్బందిన అదేశించారు. వచ్చే నెల 4వ తేదిన జరుగనున్న కౌంటింగు ప్రక్రియ నిర్వహణకు సంబందించి జరుగుతున్న ఏర్పాట్లపై కలెక్టరు అడిగి తెలుసుకున్నారు ఎన్నికల కమీషన్ నిబందనలు మేరకు అన్ని రకాల భద్రతా ప్రమానాలను పాటిస్తూ కౌంటింగు కేంద్రాల వద్ద ఏర్పానట్లు చేయాలని అదికారులను అదేశించారు. జూన్1 నుండి 10వ తేది వరకు 144 సెక్షన్ అమల్లో వుంటుందన్నారు. అపోహలు సోషల్ మీడియా తప్పుడు సమాచారాలు నమ్మకుండా రాజకీయ పార్టిలు ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టరు కోరారు. అనంతరము స్థానిక బాలికల పాఠశాల్లో జరుగుతున్న కౌంటింగు శిక్షణా తరుగతులనరు కలెక్టరు తనికీ చేశారు.



# జిల్లాలో గ్రేడ్-2 హెచ్‌ఎంల ఇంచార్జీ నియామకాలు..!

**నంద్యాల విద్య, మే 26, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లాలో మే నెలాఖరుకు అన్ని పాఠశాలల యాజమాన్యాల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు పదవి వీరమణ చేయుచున్న సందర్భంగా వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తు కడప విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టరు వై రాఘవరెడ్డి అదేశాలు జారీచేశారు. జిల్లాలో పాములపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈనెలాఖరుకు పదవి వీరమణ చేయుచున్న వెంకట సుబ్బారెడ్డి స్థానంలో అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ సబ్జెక్టుకు సంబంధించి పనిచేయుచున్న ఉపాధ్యాయుడు గోపాల్‌కు ఎస్‌ఏసి ఇంచార్జీగా, కొత్తపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేయుచున్న పివి సుబ్బారెడ్డి ఈనెలాఖరుకు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా పాఠశాలలో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న వెంకటేశ్వర్లును, ప్యాపిలి మండలం పోతుదొడ్డి జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా పనిచేయుచున్న శివశంకరయ్య రిటైర్డు అవుతున్న సందర్భంగా అదేపాఠశాలలో పనిచేయుచున్న బయలాజికల్ సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్న మద్దయ్యను ఎఫ్‌ఏసీ ఇంచార్జీగాను డోన్ మండలం ఎద్దుపెంట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేయున్న గ్రేషమ్మ పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా అదే పాఠశాలలో బయాలాజికల్ సైన్స్ సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్న బి శ్రీనివాస్‌కుమార్‌ను నియమించారు. వీరంతా ఫుల్ అడిషనల్ చార్జీ హెచ్‌ఎంలుగా వ్యవహారించాలని వారి విధులు జాబ్ చార్టు ప్రధానోపాధ్యాయుల విధులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన అదేశాలను పాటించాలని ఏమాత్రం డివియేషన్ అయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్జేడి అదేశించారు.




# పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటులో ఈసి కీలక అదేశాలు

**- బ్యాలెట్ పేపర్ వెనుక సీల్ లేకున్నా.. ఇన్వాలిడ్ చేయకూడదు**




**నంద్యాల విద్య, మే 26, ప్రభాతవార్తః**
జూన్ 4వ తేదిన జరిగే కౌంటింగ్‌లో ముందుగా పోస్టల్ బ్యాలెట్‌నే కౌంటింగ్ చేయాల్సి ఉంటుంది. ఈమేరకు పోస్టల్ బ్యాలెట్‌పై అధికారులు అసిస్టేషన్ చెల్లుబాటు అంశాలపై ఎన్నికల సంఘం ఆదివారం ప్రతే్యక ఉత్తర్వులు మెమో నం.5369/ఎలక్షన్స్ డి2/2024 మేరకు చీఫ్ ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీచేశారు. పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటులో ప్రతిపక్షాలకు భారీ ఊరట లభించిందని చెప్పవచ్చు. బ్యాలెట్ పేపర్ వెనుక రిటర్నింగ్ అధికారి సంతకం ఉన్నా సీలు లేదని పోస్టల్ బ్యాలెట్‌ను ఇన్వాలిడ్ చేయకూడదు. రిటర్నింగ్ అధికారి సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకు సంబంధం లేదని స్పష్టం చేసిన ఎన్నికల కమిషన్. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై కూడ గజిటెడ్ అధికారి సంతకం ఉన్నా, సీలు లేదని బ్యాలెట్ చెల్లదని చెప్పకూడదన్నారు. ఓటరు తమ బ్యాలెట్ పేపర్‌లో ఓటు సక్రమంగా వేశారా లేదా అని మాత్రమే చూడాలని ఏపీలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రాష్ట్ర చీఫ్ ఎన్నికల అధికారి అదేశించారు. రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సూపర్ వైజర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే ఈ విషయంపై శిక్షణ తరగతులు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ అదేశించింది. పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీలు వేయడం అనేది స్పెషలిటేషన్ సెంటర్‌లో గజిటెడ్ అధికారి సంతకం, సీలు వేయడం అక్కడి అధికారుల బాధ్యత అని ఈసి అదేశించింది. ఆర్వో సంతకం ఉన్నా పోస్టల్ బ్యాలెట్ చెల్లుబుటు అవుతాయన్నారు. ఫారం-13ఏ పై ఆర్వో సంతకంతో పాటు అన్ని వివరాలు ఉండాలని అదేశించింది. బ్యాలెట్ ధృవీకరించే రిజిష్టర్‌తో ఆర్వో సంతకం సరిపోల్చుకోవాలని సూచింది. ఓటరు సంతకం, ఆర్వో సంతకం, సీరియల్ నంబరు లేని పోస్టల్ బ్యాలెట్‌లను తిరస్కరించవద్దని ఎన్నికల కమిషన్ స్పష్టమైన అదేశాలు జారీచేసింది.

# మద్యం రక్కసికి వివాహిత బలి..!

**: కట్టుకున్న వాడే మద్యం రూపంలో.. కాలయముడై..!**



**నంద్యాల, మే 26,ప్రభాతవార్తప్రతినిధి**
మద్యం సేవిస్తే మనషి విసక్షణను కోల్పోతాడని వైద్యులు, పెద్దలు చెబుతుంటారు మద్యం మత్తులో వారు ఏమి చేస్తున్నారో వారికే తెలియని స్థితి ఉంటారనేది నగ్నసత్యం, ఈమద్యం రక క్కసికి రోజుకు ఒక చోట మహిళలు అసువులు బాస్తున్నారు. కట్టుకున్నవాడి రూపములోనో లేక కడుపున పుట్టి వాడి రూపములో ఇతరుల రూపములోమహిళల మద్యం రక్కసికి నిండు ప్రాణాలు పోట్టుకుంటున్నారు. కోడళ్లు, కొడుకులు, మనుమలు, మనుమరాళ్లు ఉన్నారు వారి కోసమైన మద్యం మానాలని బార్య భర్తను నిత్యము వేడుకుంటున్న తరుణంలో చివరకు అమే ప్రాణాలనే మద్యం బలి తీసుకుంది అదివారము తెల్లవారుజామున కనకాద్రిపల్లెలో కట్టుకున్న వాడే మద్యం రూపములో కాలయముడుగా మారని విచక్షణారహితము నరికి చంపిన సంఘటన రూపరులను కదలించే వేసింది. కొలిమిగుండ్ల మండలంలోని కనకాంద్రిపల్లె గ్రామంలో రమణ, సుగుణమ్మ అనే దంపతులు నాపరాయి గనులకు వెల్లి జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు వీరందరికి వివాహాలు కూడా జరిగాయి.వారి పిల్లలకు పిల్లలు కూడా పుట్టి పెద్ద వారు అయ్యారు. అయితే రమణ నిత్యము మద్యం సేవించి ఇంటికి వచ్చి బార్య సుగనమ్మను వేదించేవాడు. ఇలాంటి తరుణంలో మద్యం మాని వేయాలని మనుమళ్ల మనుమరాల్లు ఉన్నారని పలుమార్లు వేడుకుంటుండగా నిత్యము ఘర్షణ పడేవారు.





అయితే శనివారం రాత్రి సుగుణమ అరుబయట మంచము వేసుకుని నిద్రిస్తుండగా అదివారము తెల్లవారుజానమునపుల్‌గా మద్యం వేసించి బార్య సుగుణమ్మ(52)ను గొడ్డలితో మంచమీదనే విచక్షణారహితముగా నరికాడు దీనితో అమె అక్కడే మృతి చెందినది అయితే అదివారము ఉదయం కుమారులు, కొడల్లు మనుమరాల్లు మనుమళ్ల చూసే సరికి సుగణమ్మ రక్తపు మండుగులో పడిఉండటము గుర్తించారు. దీనితో పోలీసులకు పిర్యాదు చేశారు. ప్రస్తుము నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారముసిఐ గోపినాదరెడ్డి కేసునమోదు చేసుకుని దార్యప్తు చేస్తున్నారు.

# ప్రతి పోలీసుస్టేషన్‌ల్లో.. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

**- సుప్రింకోర్టు ఆదేశాలు**



**నంద్యాల, మే 26, ప్రభాతవార్తప్రతినిది**
దేశ అత్యున్నత న్యాయస్థానము ఊహించని అదేశాలు జారీ చేసింది.అందులో బాగంగా ప్రతి పోలీసు స్టేషన్‌లోను సిసికెమెరాలను ఏర్పాటు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అదేశించింది. దేశంలోని రాష్ట్రాలతో పాటు అన్ని కేంద్రపాలిత ప్రాంతాల ప్రదాన కార్యదర్శులను సుప్రింకోర్టు అదేశించింది, ప్రెండ్లీ పోలీసింగ అని ఎన్ని మాటలు చెప్పినా సామాన్య ప్రజలకు పోలీసు స్టేషన్‌లో దారుణమైన అనుభవాలు ఎదురు అవుతున్నాయి. అదికారం ఉన్న వారికి డబ్బులు ఉన్న వారికి పోలీసులు కొమ్ముకాస్తు సామాన్యులపై ఉక్కుపాదము మోపుతున్నారనే అరోపనలు మాత్రం పోవటము లేదు. కొన్ని పియస్‌లు ఏకంగా సెటిల్‌మెంట్లకు అడ్డాగా మారుతున్నాయి లాకప్ డెత్ బెదిరింపులు, వసూల్లు అక్రమమార్కులకు అండదండగా ఉంటున్నారనే అరోపనలతో అ వ్యవస్థపై నమ్మకము లేని పరిస్థితి నెలకొంది కొన్ని స్టేషన్‌ల్లో మాటల్లో చెప్పలేని ఘేరాలు కూడా జరుగతున్నాయి.ఇలా పియస్‌లల్లో జరిగే ప్రతిదీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో తద్వారా సామాన్యులకు న్యాయం జరగాలనే యోజనతో పియస్‌ల విషయంలో సుప్రింకోర్టు జూలు విదిలించింది అన్ని పోలీసు స్టేషన్‌లో సిసికెమెరాలు ఏర్పాటు చేయాలని అయా రాష్ట్రాల సియస్‌లకు అదేశాలు జారీ చేసింది.దీనికి సంబందించి పనులు ఎంత వరకూ జరిగాయో తమకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలని కూడా అదేశించింది.

# అహోబిలం లక్ష్మినరసింహస్వామికి ప్రత్యేక పూజలు



**చాగలమర్రి,మే26,ప్రభాతవార్త:** అహోబిలం లక్ష్మినరసింహస్వామిని శివశక్తి గ్రూప్ అధినేత, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు సతీమణి లీలావతి, సంస్థ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి అహోబిలం లక్ష్మినరసింహస్వామిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు జి.వి.ఆంజనేయులకు ఆలయ సాంప్రదాయల ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువలతో సత్కరించి ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వారు స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ దంపతులు వారికి నవనరసింహస్వామి చి త్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ రాజశేఖర్‌బాబు, సంస్థ ఉద్యోగులు మోహన్ కుమార్, చంద్రమోహన్, అహోబిలం టీడీపీ నాయకులు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో వ్యక్తి పై దాడి

**- చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి**




(ఫైల్‌ఫోటో)

**బేతంచెర్ల,మే26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో పాత కక్షలను మనస్సులో పెట్టుకుని బాణాల హరిప్రసాద్(38)అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన కొత్తగొల్ల వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల వెంకటసుబ్బయ్య, బీశన్నగారి చిన్నమద్దయ్యలు ఈనెల 25న దాడి చేయడంతో కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడదని తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రీతమ్‌రెడ్డి ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన నిందితులకు హరిప్రసాద్‌కు చాలా కాలంగా మనస్పర్థలు ఉండేటివని 25వ తేది సాయంకాలం కొత్తగొల్ల వెంకటేశ్వర్లు మద్యం సేవించి తిడుతుండగా వాదనలు పెరిగి ఘర్షణకు దారితీసిందన్నారు. దీంతో హరిప్రసాద్ పై దాడి చేయడంతో గాయాలకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడని మృతుడిని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య కల్పన, కూతురు, కుమారుడు ఉన్నారు.

**రుద్రవరాన్ని సందర్శించిన డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి :**
మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో ఈనెల 25న చోటు చేసుకున్న గొడవ సమాచారం అందుకున్న డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ శివశంకర్‌తో కలిసి ఆదివారం సందర్శించారు. ఘర్షణకు దారితీసిన విషయాల పై ఆరా తీసినట్లు తెలిసింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించాలని స్థానిక పోలీసులకు సూచించారు. అలాగే బేతంచెర్ల పోలీస్‌స్టేషన్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఓట్ల లెక్కింపు, విజయోత్సవాలు లాంటి కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని రౌడీషీటర్లను హెచ్చరించారు.

# నాటుసారా స్థావరంపై దాడులు...

**- 2 వేల లీటర్ల నాటుసారా బెల్లం ఊట ధ్వంసం...**



**ఆదోనిటౌన్, మే26, ప్రభాతవార్త;**
ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో ట్రైనీ డీయస్పీ ధీరజ , వన్‌టౌన్ సీఐ తేజమూర్తి, పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. పట్టణ శివారులోని రణమండల కొండలోని నాటుసారా బట్టీపై దాడులు నిర్వహించగా, బట్టీలోని డ్రమ్ములను ధ్వంసం చేసి నాటుసారా ఊటను నేలపాలు చేశారు. కొండలో 2 వేల లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తేజమూర్తి తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నాటుసారా తయారీ, కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. నాటుసారా, కర్ణాటక మద్యం సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు.

# గ్రామాలలో ప్రశాంతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు



**జూపాడుబంగ్లా,మే 26, ప్రభాతవార్త :** ఎన్నికల విజయోత్సవం పేరుతో గ్రామాలలో ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు రూరల్ సి.ఐ. విజయబాస్కర్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఆత్మకూరు డి.యస్పీ.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల కేంద్రం జూపాడుబంగ్లా మరియు తాటిపాడు గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామస్తులతో సి.ఐ..మాట్లాడుతు ఎన్నికల కౌటింగ్ అనంతరం ఎలాంటి విజయోత్సవాలు కాని, బాణాసంచా, ర్యాలీలు చేయరాదని, 144 సెక్షన్ అమలులో ఉందని నిభంధనలు అతిక్రమించిరాదని, నేర చరిత్రకలిగిన వారిపై, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘాపెట్టడం జరిగిందని సి.ఐ.తెలిపారు. కావున అందరు ప్రశాంతమైన తావరణంలో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సి.ఐ. జి.ప్రకాష్‌కుమార్, ఎస్సైలు లక్ష్మినారాయణ, జగన్‌మోహన్, నాగార్జున, పోలీసులు పాల్గొన్నారు.

# లింగాపురం గ్రామంలో పోలీస్ కవాతు

**- గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంగా ఉండాలి**
**- సిఐ శివకుమార్‌రెడ్డి**



**బండిఆత్మకూరు, మే 26, ప్రభాతవార్తః**
మండలంలోని లింగాపురం గ్రామంలో నంద్యాల రూరల్ సిఐ శివకుమార్‌రెడ్డి, బండిఆత మ్కూరు ఎస్ఐ మల్లిఖార్జున సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాలపై హింసకు తావు ఇవ్వకుండా గ్రామాల్లో ప్రజలు ప్రశాంతంతా ఉండాలని అనవసర కేసుల్లో ఇరుక్కొని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఎలాంటి అల్లర్లకు, గోడవలకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఏవరు అనవసరంగా కౌంటింగ్ ప్రాంతాల్లోకి వెల్లరాదని తెలిపారు. జిల్లా మొత్తం 30 పోలీస్‌యాక్టు అమలులో ఉందని రౌడీషిటర్లు, నేరచరిత్రగల వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో గెలిచినవారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు, టపాసులు కాల్చడానికి డిజెలు నిర్వహించడానికి అనుమతులు లేవని ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గోస్పాడు ఎస్ఐ సిసి నాగార్జున్‌రెడ్డి, మహానంది ఎస్ఐ యు నాగేంద్రప్రసాద్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘీక శక్తులకు ఆశ్రయం కలిపిస్తే చర్యలు తప్పవు

**నంద్యాల క్రైం, మే 26, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు అసాంఘీక శక్తులకు ఆశ్రయం కల్పిస్తే చర్యలు తప్పవని డిఎస్పీ రవీంధ్రనాద్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని లాడ్జీలను, ఫంక్షన్‌హాల్స్‌ను గేస్ట్‌హౌస్‌లను మొదలగు ప్రాంతాలను డీఎస్పీ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈసందర భ్రంగా డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో అల్లర్లు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలుగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. బెట్టింగ్ రాయుళ్లు, మద్యం సేవించేవారు. జల్సాలు చేసేవారికి ఆశ్రయం కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐ దస్తగిరి బాబు, ఎస్ఐ నవీన్‌బాబులు ఉన్నారు.



# కౌంటింగు విదులు పారదర్శకతతో జాగ్రత్తగా నిర్వహించండి



**నంద్యాల,మే 26,ప్రభాతవార్తప్రతినిధి**
వచ్చే నెల 4వ తేదిన జరిగే ఓట్ల లెక్కింపు విధులను పారదర్శకతతో ఎలాంటి చిన్న పొరపాట్లకు అసా క్రము ఇవ్వకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు డాక్టరు కె?శ్రీనివాసులు కోరారు. అదివారము నంద్యాల పట్టణంలోని ప్రభుత్వం బాలికల ఉన్నత పాటశాల్లో కౌంటింగు సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా కార్యర్కమంలో కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జూన్ 4వ తేది జరుగు ఓట్ల లెక్కింపు ప్రక్రియనుసజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు సంపూర్ణ శిక్షణ పొంది అవగాహన పెంచుకోవాలని కౌంటింగు సిబ్బందిని అదేశించారు. నంద్యాల పార్లమెంటు తో పాటు అరు నియోజక వర్గాలకు చెందిన ఎల్రక్టానిక ఓటింగ్ యంత్రాలు పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు మేరకు ప్రతి కౌంటింగు కేంద్రంలో 14 టేబుల్స్ కౌంటింగు విదులు నిర్వహించేందుకు మొదటి ర్యాండమైజేషన్ లో కౌంటింగు సూపరువైజర్ మైక్రో అబ్జవర్వర్లను నియమించామన్నారు. సమర్దవంతమైన కౌంటింగు విదుల నిర్వహిణకు సంబందించి ఎలాంటి సందేహాలున్నా క్షణంగా అడిగి తెలుసుకోవాలన్నారు. కౌంటింటు హాల్‌లో ఈవీయం పోస్టల్ బ్యాలెట్ కౌంటింగు ప్రక్రియి ఏ విదంగా నిర్వహించాలన్న అంశాలపై అవగాహణ కలిగి ఉండాలన్నారు. కౌంటింటు సమ్యంలో రౌండ్ల వారీ వివరాలను ఏజెంట్లకు వినపడేలా కౌంటింగు సిబ్బంది చదవాలని మైక్రో అబ్జవర్వర్లు కూడా సదరు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రౌండు పూర్తి అయిన వెంటనే ఏజెంట్లతో సంతకాలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించి పార్లమెంటు గ్రీన్ కవర్స్ అసెంబ్లీకి పింక్ కవర్స్ టేబుల్స్ మీద ఉంచడము జరుగుతుందన్నారు. మొదటిగా సదరు కవర్ ఎన్నికల కమీషన్ వారు ఇచ్చినదా కదా? బ్యాలెట్ కు సంబందించి అటెస్టేషన్ చేసిన అదికారి సీల్ సంతకము డిక్లరేషన్ సీరియల్ నెంబరు మ్యాచ్ అవుతుందా లేదా అని ప్రాదిమిక నిర్దారణ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. జూన్ 4వ తేదిన ఉదయం 5.30గంటలకు జరిగే రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింటు కేంద్రాల్లో ఏ టేబుల్‌కి ఏ సిబ్బంది కేటాయించబడారనే విషయాం తెలుసు ౖందని కలెక్టరు చెప్పారు. నంద్యాల రిటిర్నింగ్ అదికారి జేపి మాట్లాడుతూ ఈవీయంల వివిప్యాట్ యంత్రాల్లో అడ్రస్ ట్యాగ్ పింక్ పేపరు సీల గ్రీన పేపర్ సీల్ కౌంటింగు ఏ విదంగా చేయాఇలనే అంశాలపై కౌంటింగు సిబ్బందికి వివరించారు.